This Question Paper consists of 20 questions and 8 printed pages.
8 పుటలున్న ఈ ప్రశ్నాపత్రములో 20 ప్రశ్నలున్నవి.

Code No. / కోడ్ నెం. **71/S/205/A**

Roll No. / రోల్ నెం. | | | | | | | | | | | | |

# TELUGU
# (తెలుగు)
# (205)

Serial No.

Day and Date of Examination : ..........................................
(పరీక్ష యొక్క తేది మరియు రోజు)

Signature of Invigilators : 1. ..........................................
(ఇన్విజిలేటర్ల యొక్క సంతకము) 2. ..........................................

UNNATI EDUCATIONS
EK KADAM UNNATI KI AUR

**సూచనలు:**

1. అన్ని ప్రశ్నలకు మీకు ఇచ్చిన సమాధాన-పత్రంలో మాత్రమే సమాధానాలు రాయాలి.
2. ఈ ప్రశ్నాపత్రాన్ని చదవటానికి 15 నిమిషాల సమయం కేటాయించబడినది. ప్రశ్నాపత్రం మధ్యాహ్నం 02:15 గంటలకు పంపిణీ చేయబడుతుంది. మధ్యాహ్నం 02:15 నుండి 02:30 గంటల వరకు విద్యార్థులు ప్రశ్నాపత్రాన్ని మాత్రమే చదువుతారు మరియు ఈ వ్యవధిలో సమాధానపత్రం పై ఎలాంటి జవాబులు రాయరాదు.
3. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రంలోని తొలి పుటపై వేయాలి.
4. ప్రశ్నాపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నాపత్రం తొలిపుట పై భాగంలో పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది, లేనిది కూడ సరిచూచుకొనవలెను.
5. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **(అ)**, **(ఆ)**, **(ఇ)** మరియు **(ఈ)** అనే నాలుగు జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి.
6. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయాన్ని **కేటాయించలేదు.** అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు రాయాలి.
7. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోల్ నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.
8. ప్రశ్నా పత్రం యొక్క కోడ్ నెం. 71/S/205/A సమాధాన పత్రం మీద రాయాలి.



UNNATI EDUCATION
9899436384: 9654-279-279

# TELUGU

# (తెలుగు)

## (205)

సమయం : 3 గంటలు] [గరిష్ఠ మార్కులు : 100

గమనిక : (1) అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
(2) ప్రతి ప్రశ్నకు మార్కులు సూచించబడ్డాయి.
(3) నిర్దేశిత సమయంలోనే జవాబులు రాయాలి.

### భాగం - అ

1. ఈ క్రింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు నాలుగు సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానమును గుర్తించి, దాని సంకేతాన్ని మీకిచ్చిన సమాధానపత్రంలోనే రాయాలి. [10 × 1 = 10]

a) వేమన శతకం ఏ ఛందస్సులో ఉన్నది.

(అ) ఆటవెలది (ఆ) తేటగీతి
(ఇ) ఉత్పలమాల (ఈ) ద్విపద

b) క్రింది పదాలను నిఘంటు క్రమంలో కూర్చిన సమాధానాన్ని ఎన్నుకోండి.

(i) వినుట
(ii) వేట
(iii) వెల
(iv) వారధి

(అ) (ii),(i),(iii),(iv) (ఆ) (iii),(ii),(iv),(i)
(ఇ) (iv),(i),(iii),(ii) (ఈ) (i),(iii),(iv),(ii)

c) ఓజస్సు అంటే అర్థం

(అ) తెలుపు (ఆ) చీకటి
(ఇ) మనసు (ఈ) శ్రేష్ఠత

d) తెలుగు నింగి దారులలో రెక్క లార్చినవి.

(అ) తెలుగు పులుగులు (ఆ) వెలుగు పులుగులు
(ఇ) చీకటి పులుగులు (ఈ) పులుగులు

UNNATI
EDUCATIONS
EK KADAM UNNATI KI AUR



UNNATI EDUCATION
9899436384: 9654-279-279

e) మన భాషను 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అని అన్నవారు.

(అ) పాశ్చాత్యులు (ఆ) ఆంధ్రులు

(ఇ) భారతీయులు (ఈ) మహమ్మదీయులు

f) తిమ్మక్క గ్రంథంలోని పాదాలను యధాతథంగా గ్రహించినవారు.

(అ) వేంకటకవి (ఆ) అన్నమయ్య

(ఇ) మొల్ల (ఈ) సుభద్ర

g) శ్రీకృష్ణదేవరాయలు రాసిన గ్రంథం

(అ) భాగవతం (ఆ) భారతం

(ఇ) ఆముక్తమాల్యద (ఈ) వేదం

h) వాహిని అనగా

(అ) చెరువు (ఆ) సముద్రం

(ఇ) వారధి (ఈ) నది

i) భారతీయ భాషలకు లిపిరూపం ______ సంవత్సరాలకి ముందే కలిగింది.

(అ) 2000 (ఆ) 2500

(ఇ) 1980 (ఈ) 1900

j) హిరణ్యకశిపుడు ప్రహ్లాదునిపై కోపించిన కారణం

(అ) పద్యం చెప్పనందుకు (ఆ) మాట్లాడనందుకు

(ఇ) విష్ణువుని స్తుతించినందుకు (ఈ) తప్పులు చెప్పినందుకు

**2.** క్రింది వాక్యాల్లోని భావార్థం/సమాధానం అవునో/కాదో నిర్ణయించి మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి. **[5 × 1 = 5]**

a) కపటం అంటే మోసం. (అవును/కాదు)

b) తుల్యభాగజననం రచయిత పోతన. (అవును/కాదు)

c) విజయనగర చక్రవర్తుల కాలములో కళాభివృద్ధి పరమావధి పొందెను. (అవును/కాదు)

d) ప్రత్యుత్తరం అంటే ఉత్తరం రాయడం. (అవును/కాదు)

e) దాశరథి రచనల్లో అగ్నిధార ముఖ్యమైనది. (అవును/కాదు)



UNNATI EDUCATION
9899436384: 9654-279-279

3. ఈ క్రింది పదాలను జతపరచండి. [5 × 1 = 5]

| విభాగం - క | | విభాగం - గ |
|---|---|---|
| a) మహేంద్రోదయం | ( ) | (అ) ప్రాచీన పద్యం |
| b) స్వభాష | ( ) | (ఆ) కథ |
| c) ఎందుకు పారేస్తాను నాన్నా | ( ) | (ఇ) ఆధునిక పద్యం |
| d) తుల్య భాగజననం | ( ) | (ఈ) ఆధునిక వ్యాసం |
| e) సమాచార సాంకేతిక విజ్ఞానం | ( ) | (ఉ) భాషా సంబంధ వ్యాసం |

4. క్రింది వాక్యాల్లోని ఖాళీలను సరైన పదాలతో పూరించండి. [5 × 1 = 5]

a) తిమ్మక్క రచన ________ ద్విపద.

b) విద్య ________ గుప్తమగు విత్తము.

c) పద్మం వికసించుకొలది ________ వ్యాపించు.

d) నేనురా తెలంగాణ ________ తెగగొట్టి ఆకాశమంత యెత్తార్చినాను.

e) దక్షవాటంబు జొచ్చె ________ తనూజ.

UNNATI
EDUCATIONS
AM UNNATI KI AUR

5. ఈ క్రింది పదాలకు సరియైన వ్యతిరేకార్థక బోధక పదాలను గుర్తించి రాయండి. [5 × 1 = 5]

a) కష్టం (ఇబ్బంది/సుఖం)

b) ఎగుమతి (దిగుమతి/ఇతర ప్రాంతాలకు పంపడం)

c) సహనం (ఓపిక/అసహనం)

d) ప్రియం (ఆప్రియం/అప్రియం)

e) ధృడమైన (బలమైన/బలహీనమైన)

6. క్రింది పదాలలోని శబ్దాలలోని ప్రకృతులకు వికృతులు మరియు వికృతులకు ప్రకృతులు రాయండి. [5 × 1 = 5]

a) పుణ్యం

b) అచ్చెరువు

c) స్తంభం

d) రేయి

e) దైవము



UNNATI EDUCATION
9899436384: 9654-279-279

**7.** క్రింది పదాలకు పర్యాయపదాలు రాయండి. **[5 × 1 = 5]**

a) కుమారుడు

b) భూమి

c) పూవు

d) బంగారం

e) జలం

**8.** ఈ క్రింది పదాలకు నానార్థాలు రాయండి. **[5 × 1 = 5]**

a) పక్షము

b) మిత్రుడు

c) కోటి

d) పురుషోత్తముడు

e) ఉత్తరము

**9.** క్రింది జాతీయాలను ఉపయోగించి మీ సొంత వాక్యాలు రాయండి. **[5 × 1 = 5]**

a) దాసోహం అను

b) తలప్రాణం తోకకిరావడం

c) ఒడిదుడుకులు

d) రాణించుట

e) గర్వకారణం

UNNATI EDUCATIONS
EK KADAM UNNATI KI AUR

**భాగం - ఆ**

**10.** ఈ క్రింది వాటిల్లో ఒక వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి వివరించండి. **[2]**

a) సుదతీ నూతన మదనా
మదనాగ తురంగ పూర్ణ మణిమయ సదనా.

లేదా

b) కమలాక్షునర్చించు కరములు కరములు.

**11.** ఈ క్రింది పద్యపాదాల్లో ఒకదానిని ఎన్నుకొని గణవిభజన చేసి, అది ఏ పద్యపాదమో తెల్పండి. **[2]**

a) కొంకక సావధానమతి గూర్చి వినుండిదె మాతృమూర్తికై

లేదా

b) మదమడగించి భూపతి సమాజమునెల్లను నిన్ను గొల్వజే.



UNNATI EDUCATION
9899436384: 9654-279-279

12. ఈ క్రింది వాటిల్లో ఏవేని రెండు సమాసపదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసం పేరు తెల్పండి.[2×1=2]

a) గంగానది

b) సురాసురులు

c) దానవశ్రేణి

d) కోపానలము

13. ఈ క్రింది వాటిల్లో ఏవేని రెండింటిని విడదీసి, సంధి పేరు తెల్పండి. [2×1=2]

a) విహగేంద్రుడు

b) అన్నమడుగని

c) దేవాదిదేవుడు

d) ఏకైక

14. ఈ క్రింది భాషాంశాల్లో రెండింటిని వివరించండి. [2×1=2]

a) వాచకం

b) క్రియ

c) నామవాచకం

d) విభక్తులు

15. ఈ క్రింది వాటిలో రెండింటికి వ్యుత్పత్త్యర్థాలు రాయండి. [2×1=2]

a) క్షితిజము

b) గిరిజనులు

c) భాష

d) నరపాలకులు

16. ఈ క్రింది అంశాల్లో ఒకదాన్ని ఎన్నుకొని వందపదాలకు మించని వ్యాసం లేదా లేఖ రాయండి. [5]

a) భిన్నమైన ఏకత్వం కల్గిన సంస్కృతి, సంప్రదాయాల కాణాచి భారతదేశం - జాతీయసమైఖ్యతను తెలుపుతూ వ్యాసం రాయండి.

b) నీకు నచ్చిన కవి/కవయిత్రి గురించి వ్యాసం రాయండి.

c) మీ గ్రామ పారిశుధ్య సమస్యను వివరిస్తూ పత్రికా సంపాదకునికి లేఖ వ్రాయుము.

d) మీ క్షేమ సమాచారాన్ని తెలియజేస్తూ మీ బాబాయ్‌కి లేఖ వ్రాయండి.



UNNATI EDUCATIONS
EK KADAM UNNATI KI AUR
UNNATI EDUCATION
9899436384: 9654-279-279

**17.** ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి క్లుప్తంగా భావాన్ని రాయండి/లేదా అపరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి. **[4]**

a) ఉపకారికి నుపకారము
విపరీతముగాదు సేయవివరింపంగా
నపకారికి నుపకారము నెపమెన్నక
సేయువాడు నేర్పరి సుమతీ!

లేదా

b) 1993 అక్టోబరు రెండవ తేది నుండి మహిళాసమృద్ధి యోజన పథకం దేశమంతటా ప్రారంభం అయింది. మనదేశంలో 70% ప్రజలు గ్రామాలలోనే ఉన్నారు. వాళ్ళకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చేందుకు, వాళ్ళ కాళ్ళపై వారు నిలబడేటట్లు చేయడానికి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఈ పథకం మహిళల్లో పొదుపును ప్రోత్సహిస్తుంది. ఈ పథకం కింద 18 సం॥రాలు దాటిన స్త్రీలు తమ పేరున పోస్టాఫీసులో ఒక ఖాతా తెరువవచ్చు.

ప్రశ్నలు :

(అ) మహిళా సమృద్ధి యోజన పథకం ఎప్పుడు ప్రారంభం అయ్యింది?

(ఆ) మహిళా సమృద్ధి యోజన పథకం ఉద్దేశ్యం ఏమిటి?

(ఇ) ఈ పథకానికి అర్హులెవరు?

(ఈ) మనదేశంలో ఎక్కువ మంది ఎక్కడ ఉన్నారు?

EDUCATIONS
EK KADAM UNNATI KI AUR

**18.** ఈ క్రింది పద్యాల్లో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యం రాయండి. **[5]**

a) అంధ ప్రక్రియ నుండు రాడు పలుకం డస్మత్ప్రతా పక్రియా
గంధం బించుక లేదు మీరు గురువుల్ కారుణ్యచిత్తుల్ మనో
బంధుల్ మాన్యులు మాకుఁబెద్దలు మముంబాటించి యీ బాలకున్
గ్రంథంబుల్ చదివించి నీతికుశలుం గాఁజేసి రక్షింపరే!

లేదా

b) విద్య నిగూఢ గుప్తమగు విత్తము రూపము పురుషాళికిన్
విద్య యశస్సు, భోగకరి, విద్యగురుండు విదేశ బంధుడున్
విద్య విశిష్ట దైవతము విద్యకు సాటి ధనంబు లేదిలన్
విద్య నృపాల పూజితము విద్యనెరుంగని వాడు మర్త్యుడే.



UNNATI EDUCATION
9899436384: 9654-279-279

**19.** ఈ క్రింది వాటిల్లో నాలుగు ప్రశ్నలకు యాభై పదాల్లో సమాధానాలు రాయండి. **[4×3=12]**

a) మనసును గురించి బోయిభీమన్న ఏమన్నారు?

b) శ్రీరాముడు శివుని విల్లు ఎక్కుపెట్టిన విధం విశదీకరించండి?

c) విజయనగరం సంగీత, సాహిత్యాలకు పుట్టినిల్లు తెల్పండి?

d) ఒలింపిక్ క్రీడలగురించి రాయండి.

e) పోతనను గురించి తెలియజేయండి.

f) గరుత్మంతుడు వజ్రాయుధాన్ని గౌరవించిన విధమేది?

g) 'కవిత్వం ఆచంద్రార్కం' ఉంటుంది. దీనికి ఉదాహరణలు ఇవ్వండి?

h) కృష్ణుడి చదువు గురించి అతడి తల్లి భర్తతో ఏమంది?

**20.** ఈ క్రింది వాటిల్లో రెండు ప్రశ్నలకు వందమాటల్లో సమాధానాలు రాయండి. **[2×6=12]**

a) సౌపర్ణోపాఖ్యానం పాఠం ఆధారంగా గరుత్మంతుడి గొప్పతనాన్ని రాయండి?

b) గిరిజనుల సమస్యలకు గల కారణాలను, పరిష్కార మార్గాలను రాయండి?

c) లలితకళల ప్రయోజనాలు ఏవి? వాటినెలా సాధించగలం?

d) క్రీడల్లోని రకాలు పేర్కొని, మీకు తెల్సిన రెండు రకాల క్రీడల నియమాల గురించి రాయండి?

UNNATI
EDUCATIONS
EK KADAM UNNATI KI AUR

× × ×



UNNATI EDUCATION
9899436384: 9654-279-279